




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, సెప్టెంబరు 24, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# వారాంతంలోగా స్థానిక నోటిఫికేషన్!

**హైకోర్టు గడువు ముంచుకొస్తుండటంతో సర్కారు నిర్ణయం**

**అంతకుముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు జీవో**

**ముందు ఎస్ఈసీ షెడ్యూల్.. తర్వాత ఎన్నికల నోటిఫికేషన్**

**రిజర్వేషన్ల ఖరారుకు అర్ధరాత్రి వరకు అధికారుల కసరత్తు**

**తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారు ఆదేశాలు**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ వారాంతంలోగా వెలువడే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఆలోగానే నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల ఆ ఆదేశాలను పాటించినట్టు అవుతుందని ప్రభుత్వం భావి స్తున్నట్టు సమాచారం. దీనికిముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, ఆ వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీ ఖరారు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సమాచారం తెలియజేస్తుందనే చర్చ అధికార వర్గాల్లో జరుగుతోంది. ముందుగా ఎస్ఈసీ షెడ్యూల్ జారీ చేస్తుందని, మరుసటిరోజు నోటిఫికేషన్ విడుదల చేయొ చ్చునని చెబుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ శాఖ లేదా ప్రణాళిక శాఖ జీవో జారీ చేసిన తర్వాత, దీని ఆధారంగా పంచాయతీరాజ్ అధికారులు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లపై జీవో జారీ చేస్తారని అంటున్నారు.

**రిజర్వేషన్లు బయటకు పొక్కొద్దు..**

మంగళవారం కల్లా ఎంపీటీసీ స్థానాలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలు, వార్డు స భ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో అర్ధరాత్రి దాకా జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దీనికి సంబంధించిన కసరత్తు పూర్తిచేసిన




అధికారులు, సిబ్బంది.. ఆ మేరకు నివేదికలను సీల్డ్‌కవర్లలో జిల్లా కలెక్టర్లకు అందజేసినట్టు సమాచారం. ఖరారు చేసిన రిజర్వేషన్లను ఎట్టిపరిస్థితుల్లోనూ బయటికి వెల్లడించవద్దని అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో వీటిపై వివరాలు చెప్పడానికి పీఆర్ ఆర్డీ అధికారులు, సిబ్బంది నిరాకరిస్తున్నారు. కాగా క్షేత్రస్థాయిలో వార్డులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ల ప్రక్రియను జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉండడంతో వీటి ఖరారుకు అధిక సమయం పట్టినట్టు తెలుస్తోంది.

**వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు కూడా..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో జారీ చేశాక...జిల్లాల్లో ఇప్పటికే సిద్ధం చేసిన రిజర్వేషన్ల జాబితాలను పరిశీస్తారు. ఏమైనా మార్పు చేర్పులుంటే

(మిగతా 2వ పేజీలో)

# చంద్రఘంట అమ్మవారి కథ



నవరాత్రుల మూడవ రోజున చంద్రఘంట అమ్మవారిని ఆరాధిస్తారుబీ ఆమె పార్వతీదేవి ధైర్యం, శాంతి, యుద్ధశక్తి రూపం

గత జన్మలో సతీదేవిగా దక్షయజ్ఞంలో ప్రాణత్యాగం చేసిన తర్వాత, పార్వతీ అమ్మవారు హిమవాన్ కుమార్తెగా పుట్టారు.

పార్వతీ అమ్మవారి దీర్ఘ తపస్సును చూసి శివుడు వివాహానికి వచ్చారు, కానీ తన సహజ భయానక రూపంలో (భస్మాభరణం, భూతగణాలతో) హిమవాన్ ఇంటికి దర్శనమిచ్చాడు. ఆ రూపాన్ని చూసి తల్లి మెనాదేవి భయపడ్డారు.

పార్వతీ అమ్మవారు శివుని సౌమ్యమైన, మంగళకరమైన సుందరమూర్తి రూపంలో రమ్మని ప్రార్థించారు. ఆ ప్రార్థనకు అనుగుణంగా శివుడు సుందరమూర్తి రూపంలో ప్రత్యక్షమయ్యారు. ఆ సమయంలో పార్వతీ అమ్మవారు తన నుదుటిపై అర్ధచంద్రాకార ఘంటతో దివ్యరూపం ధరించి, రాక్షసులను భయపెట్టారు మరియు దేవతలకు శాంతి ప్రసాదించారు. అందువలన ఆమె చంద్రఘంట అమ్మవారు గా ప్రసిద్ధి చెందారు.

**పూజ సూచన**

ఉదయం తెల్ల పుష్పాలు, పాలు లేదా ఫలాహారం సమర్పించి, హృదయపూర్వకంగా ప్రార్థించండి.

**మంత్రం**

ఓం దేవీ చంద్రఘంటాయై నమః

సాధారణంగా 108 సార్లు జపించటం శ్రేయస్కరం

**ప్రాముఖ్యత**

చంద్రఘంట అమ్మవారి పూజతో భక్తుడికి భయరహిత జీవితం, ధైర్యం, స్థిర మనసు, ఆత్మవిశ్వాసం లభిస్తాయి.

ఆర్టిస్ట్, స్టోరీ రైటర్ :
**బద్దుల కృష్ణ సాయి యాదవ్**

## బలగం' సినిమాకు జాతీయ అవార్డు అందుకున్న కాసర్ల శ్యామ్

న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 23 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన బలగం సినిమా సినిమాలోని 'ఊరు పల్లెటూరు' అనే పాటకు ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ జాతీయ అవార్డు అందుకున్నారు. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు.



## 23 గ్రామాల్లో ఎన్నికల నిర్వహణపై 'సుప్రీం' స్టే



## ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరిగితే దక్షిణ తెలంగాణ ఎడారే :రాంచందర్‌రావు



## కృష్ణా జలాల్లో వాటాపై రాజీలేని పోరాటం

తెలంగాణకు చారిత్రక అన్యాయం ఇకపై కొనసాగదు

కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ 2 ముందు వాదనలు

తెలంగాణ హక్కులను తప్పకుండా దక్కించుకుంటాం

మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కృష్ణా ట్రిబ్యునల్‌లో తుది వాదనలు

కృష్ణా-గోదావరి జలాల్లో హక్కుల కోసం రాజీలేని పోరాటం

అల్మట్టి ఎత్తు పెంపు అంశంపై సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపిస్తాం

రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్



హైదరాబాద్ : కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా రావాలని కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ 2 ముందు తెలంగాణ వాదనలు వినిపిస్తోందని, మొత్తం 1050 టీఎంసీలలో దాదాపు 70 శాతం అంటే 763 టీఎంసీలను తెలంగాణకు కేటాయించాలని రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 23న ఢిల్లీలో మళ్లీ ప్రారంభమైన కృష్ణ ట్రిబ్యునల్ విచారణల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసు చివరి దశకు చేరుకుందని, ఫిబ్రవరి నుండి

(మిగతా 2వ పేజీలో)




రికార్డు స్థాయి వర్ష బీభత్సం..

## నీట మునిగిన కోల్‌కతా

కోల్‌కతా: ఎడతెరిపి లేకుండా.. రికార్డు స్థాయిలో కురిసిన వర్షానికి నగరం నీట మునిగింది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. లోతట్టు ప్రాంతాలు నీట మునగడంతో పాటు వేర్వేరు చోట్ల విద్యుత్ షాక్ ఘటనలతో ఏడుగురు మృతి చెందారు. దుర్గా పూజ వేళ.. నగరంలో చాలా చోట్ల దేవీ మండపాలు నీట మునిగినట్లు సమాచారం. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో సోమవారం నుంచి కురిసిన వానకు.. నగరంలో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. ఐఎండీ నివేదిక ప్రకారం.. గత 24 గంటల్లో నగరంలో 247.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అయితే.. గారియా కమదహారి ప్రాంతంలో

(మిగతా 2వ పేజీలో)



## రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం ::: హరీష్‌రావు

# మేడారంపై కేంద్రం వివక్ష

ప్రతినిధుల అభిప్రాయాలను సిఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..మేడారం వన దేవతల కీర్తిని ప్రపంచానికి చాటుతామని అన్నారు. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మేడారంలో వంద రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించాలని, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములైన వారి జన్మ ధన్యమవుతుందని అన్నారు. ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిది%ొ%.ఆదాయం ఆశించి కాదు.. భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్‌లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్‌లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేసే భక్తులకు మరింత సౌకర్య వంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే, వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని అన్నారు. తాను ఎంఎల్ఏగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నాన నని అన్నారు. 2023 ఫిబ్రవరి 6న ఈ గద్దమీద నుంచే పాదయాత్ర



మొదలుపెట్టానని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామనివివరించారు. సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చామని అన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే తమ ప్రభుత్వ అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మేడారంలో సమ్మక్క- సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల డిజైన్లను విడుదల చేశారు. తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరికంపై తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు.

# కృష్ణా జలాల్లో వాటాపై రాజీలేని పోరాటం



తెలంగాణ తుది వాదనలు వినిపిస్తున్నదని ఉత్తమ్ చెప్పా రు. ఈ విచారణలు సెక్షన్-3 రిఫ రెన్స్ కింద జరుగుతున్నా యని, అన్ని పిటిషన్లు పూర్తయ్యాయని గత కొన్ని నెలలుగా సీనియర్ అడ్వకేట్ ఎస్.వైద్యనాథన్ తెలంగాణ తరఫున వాద నలు వినిపిస్తున్నారని, ఆయనకు మూడు రోజుల సమయం కేటాయించబడిందని తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ ముందు స్వయంగా నీటి పారుదల శాఖ మంత్రి హాజరుకావడం బహుశా దేశంలో ఇదే మొదటి సారి అయి ఉంటుం దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని ఎంతగానో సీరియస్‌గా తీసుకుంతుందో అర్థం అవు తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. గత కేటాయింపులను వివరించిన ఉత్తమ్ కృష్ణా జలాల వివా దాల ట్రిబ్యునల్ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1005టీఎంసీలు కేటాయిం చిందని గుర్తు చేశారు. వీటిలో 811 టీఎంసీలు 75 శాతం డిపెండబిలిటీ ఆధారంగా, 49 టీఎంసీలు 65% డిపెండ బిలిటీ ఆధారంగా, 145 టీఎంసీలు సగటు ప్రవాహాల ఆధారంగా కేటాయించబడ్డాయని వివరించారు. అదనంగా గోదావరి డైవర్షన్ ద్వారా 45 టీఎంసీలు ఇచ్చారని, మొత్తంగా 1050 టీఎంసీలు కేటాయించబడ్డాయని అన్నారు. సగటు ప్రవాహాల కంటే ఎక్కువగా వచ్చే నీటిని విని యోగించుకోవచ్చుని కూడా స్వేచ్ఛ ఇచ్చారని, 2014 లో తెలంగాణ వేరుగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్తగా బేసిన్ పారామీటర్ల ఆధారంగా వాటాను కోరుతోందని ఉత్తమ్ తెలిపారు. తెలంగాణ డిమాండ్ శాస్త్రీయమైనదని, అంతర్జాతీయంగా అంగీకరించబడిన పారామీటర్ల మీద ఆధారపడి ఉందని పేర్కొన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియా, బేసిన్‌లోని జనాభా, కరవు ప్రాంతం విస్తీర్ణం, సాగు భూములు వంటి అంశాల ఆధారంగా లెక్కలు వేసి 75శాతం డిపెండబుల్ వాట ర్‌లో 555 టీఎంసీలు, 65 శాతం డిపెండబుల్ వాటర్‌లో 43 టీఎంసీలు, సగటు ప్రవాహాల నుండి 120 టీఎంసీలు, గోదావరి డైవర్షన్ నుండి మొత్తం 45 టీఎంసీలు తెలంగాణకు రావాలని కోరుతున్నారు. మొత్తంగా ఇది 763 టీఎంసీలుగా అవుతుంది. సగటు ప్రవాహాలపై మిగిలిన అదనపు నీటిని వినియోగించే స్వేచ్ఛ కూడా తెలంగాణదేనని ఆయన స్పష్టం చేశారు.

# ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరిగితే దక్షిణ తెలంగాణ ఎడారే


## :ఎన్.రాంచందర్ రావు

ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519 మీటర్ల నుంచి 524 మీటర్లకు పెంచాలనుకోవడం దక్షిణ తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ కర్ణాటక ప్రభుత్వం భూ సేకరణ చేపట్టడం, భవిష్యత్తులో డ్యామ్ ఎత్తును పెంచే ప్రయత్నాలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కర్ణాటకలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అయినప్పటికీ కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను రక్షించడానికి, రైతులకు అన్యాయం జరకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చొరవ చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపును ఆపకపోతే, దక్షిణ తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక జూరాల, నాగార్జునసాగర్, పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. హైడల్ పవర్ కోసం, రైతులకు సాగు నీరు కోసం కృష్ణానదిపై ఆధారపడ్డామని అన్నారు. కృష్ణా నదిపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుతో రైతులకు నష్టం జరుగుతుందనే కారణంతోనే గతంలో సుప్రీంకోర్టు దీనిపై స్టే ఇచ్చిందని వివరించారు. సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ, ఆల్మట్టి ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమవ్వడం అన్యాయమని అన్నారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్ణాటకలో ఉన్న ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు 519 నుంచి 524 మీటర్లకు పెంచాలని ప్రయత్నించిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, తెలంగాణకు కృష్ణా జలాల వాటా కేవలం 299 టిఎంసి మాత్రమే సరిపోతుందని కేసీఆర్ సంతకం చేశారని అన్నారు. దీని కారణంగా నదీజలాల వాటాలో తెలంగాణకు నష్టం ఏర్పడిందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నీటివాటా విషయంలో తెలంగాణకు నష్టం చేస్తే, ఇప్పుడు



కాంగ్రెస్ కూడా అదే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్‌కు ఈ విషయంలో మాట్లాడే నైతిక అర్హత కోల్పోయిందని అన్నారు. ఇప్పుడు ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్ణయం తీసుకున్న కర్ణాటక ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో మాట్లాడి తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు, రైతులకు అన్యాయం జరగకుండా ఎందుకు చొరవ చూపడం లేదు? ఎందుకు మాట్లాడటం లేదు? అని ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నిలదీశారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, పాలమూరుకు నీరు ఆగిపోతే ఎందుకు నోరు మూసుకుంటున్నారు? అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యాసంతా కాంట్రాక్టులు, కమీషన్లపైనే ఉందని అన్నారు. కానీ తెలంగాణలో కృష్ణా జలాల వాటాను రక్షించడంపై లేదని ఆరోపించారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు చర్యలు సుప్రీంకోర్టులో కేసు ఉన్న సందర్భంలో చేయకూడదని సీడబ్ల్యూసీ కూడా చెప్పిందని అన్నారు.

# 23 గ్రామాల్లో ఎన్నికల నిర్వహణపై 'సుప్రీం' స్టే




తెలంగాణలోని ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామా లుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించగా, ఆయా గ్రామాల గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కనపెట్టి నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల పైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ మరియు ఎన్‌ఎస్‌ఎస్‌ఎఫ్ మీడియా ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత ప్రతిష్ట

## ఉత్తమ మండపం అవార్డు పురస్కారాలు

### శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్తమ మండపం అవార్డు పురస్కారాల కమిటీ మెంబర్ గా గొల్లూరి గణేష్ సాగర్ ఎన్నిక .!

### యాదాద్రి భువనగిరి జిల్లా నల్లగొండ జిల్లా రంగారెడ్డి జిల్లాలలో శ్రీ దుర్గామాత ప్రతిష్ట ఉత్తమ మండపాలకు అవార్డులు అందజేస్తాం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : ఎన్ ఎస్ ఎస్ ఫౌండేషన్ మరియు ఎన్ ఎస్ ఎఫ్ ఎఫ్ మీడియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ దుర్గా మాత నవరాత్రుల ప్రతిష్ట ఉత్తమ మండపం అవార్డు పురస్కారాల అవార్డ్స్ ఎంపిక కమిటీ మెంబర్ గా గొల్లూరి గణేష్ సాగర్ ఎందుకయ్యా రు వారికి రంగారెడ్డి జిల్లా నల్లగొండ జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ దుర్గా మాత ప్రతిష్ట ఉత్తమ మండపం అవార్డులు అందించేందుకు వారికి పూర్తి బాధ్యతలను అప్పజెప్పారు ఎన్‌ఎస్‌ఎస్ ఫౌండేషన్, ఎన్‌ఎస్-ఎస్‌ఎఫ్ మీడియా అధినేత నాగవల్లి నరేంద్ర, శ్రీధర్ బాబు శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే భక్తులు మండపం ఫోటోలు, మీ ప్రాంతం పూర్తి వివరాలు నా 9908710655 నెంబర్ కు పంపించాల్సిందిగా మనవి ఎన్‌ఎస్‌ఎస్ ఫౌండేషన్ యాదాద్రి జిల్లా ఇన్చార్జి గణేష్ సాగర్



## విదేశీ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: సికీలమెట్ల శ్రీహరి

### ఖండాంతరాలు దాటి నీ ఆశయాలను నీ తల్లితండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి: గణేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : లండన్ ఈస్ట్ నాటికన్ యూనివర్సిటీలో విదేశీ ఉన్నత మాస్టర్స్ విద్య అవకాశం పొంది నాడు లండన్ వెళ్తున్న వినయ్ కుమార్ కు శు భాకాంక్షలు తెలిపారు,ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి, తనతో పాటు, తన తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టడానికి ఖండాంతరాలు దాటి ఉన్నత విద్యను పూర్తిచేసి తెలంగాణ రాష్ట్రానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరుకుంటూ అక్కనపల్లి వినయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు నేచర్ నివాస్ డెవలపర్స్ సి.ఎండి సికీలమెట్ల శ్రీహరి, అప్పనపల్లి అంజయ్య, అక్కనపల్లి వీరయ్య, సూధం శేఖర్ సాగర్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, నల్లగొండ స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, జంగయ్య, అక్కనపల్లి నవీన్ కుమార్ స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొని హ్యాపీ జర్నీ శుభాకాంక్షలు తెలిపారు

## వారాంతంలోగా స్థానిక నోటిఫికేషన్!

సరి చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. తొలుత ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేయాలని కలెక్టర్లకు ఉన్నతాధికారులు సూచించారు. అయితే వీటితో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు కూడా పూర్తి చేయాలనే ఆదేశాలతో.. వాటిని కూడా జిల్లా, మండల, గ్రామ అధికారులు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. జిల్లా పరిషత్ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ కమిషనర్ ఖరారు చేయాల్సి ఉండగా, అది కూడా పూర్తయినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున.. దీని ద్వారా అధికార పార్టీకి ఈ ఎన్నికల్లో పూర్తి లబ్ధి చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెజారిటీ జెడ్పీలు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో గెలిచుకునేందుకు వీలుగా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ వారం లోగా నోటిఫికేషన్ వెలువడితే..మూడు వారాల వ్యవధిలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికలు పూర్తిచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది. ఇవి ముగిశాక కొన్నిరోజుల అంతరంతో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఆ తర్వాత మూడు వారాల వ్యవధిలోనే ఆ ప్రక్రియ ముగించాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఒకవేళ నెలాఖరులోగా నోటిఫికేషన్ సాధ్యం కాని పక్షంలో..కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇంతవరకు జరిపిన కసరత్తుకు సంబంధించిన వివరాలు హైకోర్టుకు తెలియజేసి మరింత సమయం కోరే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే..జిల్లా ప్రజా పరిషత్‌లు (జెడ్పీపీలు) 31, జెడ్పీటీసీ స్థానాలు 565 , మండల ప్రజాపరిషత్‌లు 565, ఎంపీటీసీ స్థానాలు 5,763, గ్రామపంచాయతీలు- 12,760, వార్డుల సంఖ్య 1,12,534 గా ఖరారు అయ్యాయి. తెలంగాణ ఏర్పాటయ్యాక 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570, ఎంపీటీసీలు 5,817, గ్రామపంచాయతీలు 12,848గా ఉన్నాయి. అయితే ఇప్పుడు 1 జెడ్పీపీ, 5 జెడ్పీటీసీ, 5 ఎంపీపీలు, 54 ఎంపీటీసీ స్థానాలు, 185 గ్రామ పంచాయతీలు తగ్గాయి. మేడ్చల్-మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది. ఒక జెడ్పీపీ, 4 జెడ్పీటీసీల సంఖ్య తగ్గుదలకు ఇది కారణంగా నిలుస్తోంది.

## రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం : హరీష్‌రావు

హైదరాబాద్ : రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమీషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు 5 వేల గౌరవ వేతనం, కమీషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## పుల్లెంల గ్రామంలో శ్రీ దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... చండూరు మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోనీ రామాలయం సమీపం లో శ్రీ దుర్గా దేవి విగ్రహాన్ని ఏర్పాటు జేసి ఈరోజు రెండవ రోజు గాయత్రీ దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారికి పుల్లెంల గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మురళీ మనోహర్ రెడ్డి దంపతులు మరియు టి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్రాంరెడ్డి రాజరాజేశ్వరి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ యావత్ భారత దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా శ్రీ దుర్గా దేవి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ?



## శిల్పారామం లో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. మంగళవారం ఒడిసి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి దేబస్రి పట్నాయక్ బృందం ఒడిసి నృత్యం లో నవదుర్గ, స్థాయీ, జనసమ్మోహినీ మొదలైన అంశాలను నీలాంజన, అనన్య, స్వాతి, సోనాలి, యుక్తి నందు మొదలైన వారు ప్రదర్శించారు. శ్రీమతి దుర్గేష్ నందినిగారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు గణేశా పంచరత్న , జయము జయము, శారదా భుజంగం, హంసానందిని తిల్లాన, కామాక్షి స్తుతి, దశావతరం అంశాలను కళాకారులూ గాయత్రీ,ఫణి, సూరజ్ , షణ్ముఖి, సంయుక్త, అంజనీ, జయ , దివ్య మొదలైన వారు ప్రదర్శించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి మెయిన్ లాన్ లో ఆడుకున్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 23( వార్త మిర్రర్)కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు బైకని నరేందర్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదం తో తీవ్ర గాయాల పాలయ్యారు విషయాని గమనించి చలమల్ల కృష్ణారెడ్డి 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంతో కాంగ్రెస్ నాయకులు వారిలికుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య,సినియర్ నాయకులు చిలివేరు నరసింహ, చెక్క నర్సింహ మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందే నరేష్ యాదవ్ చింతల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో
## ఘనంగా ఆయుర్వేద దినోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23

మంగళవారం భారత ప్రభుత్వం ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం జరుపుకోవాలని పిలుపు నిచ్చిన శుభ సంధర్భంగా జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆయుర్వేద దినోత్సవం జరుపుతు శ్రీ ధన్వంతరి దేవునికి ప్రత్యేక ఆరోగ్య పూజ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మన్ స్వామి, హైద్రబాద్ వారు ఆయర్వేదం ప్రత్యేతక గురించి చాల చక్కగా విశది కరించారు. అనంతరం స్వామి వారి ఆయుర్వేద ఆరోగ్య ప్రసాదము వితరణ చేయడం జరిగినది. ఆయుర్వేద దినోత్సవము పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వడ్ల గట్ట రాజన్న ను డాక్టర్ లక్షణ్ స్వామి, హైదరాబాద్ వారు ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మన్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, వొడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, నాయిని విద్యాసాగర్ రావు, వడ్ల గట్ట గోపి, వడ్ల గట్ట శంకర్, డాక్టర్ సింహాచలం, లక్ష్మణ స్వామి, ఎనగందుల రవితేజ, జిందం కమలాకర్, ఎనగందుల హనుమండ్లు, దుర్గం సుధాకర్, మురుకుట్ల నిరంజన్, పడాల చంద్ర శేఖర్ గౌడ్, మామిడి పెల్లి కాంతయ్య, ఆచార్య అదిత్య, హరిష్, దైవాజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటం ఆపాలి....

**జీవో నెంబర్ 12 ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికుల సంక్షేమ పథకాల అమలు చేయాలి....**

**లేదంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం.....**

**ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ....**



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...భవన నిర్మాణం వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నలగొండ డిప్యూటీ లేబర్ కమిషనర్ (డీసీఎల్) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులపై కన్నేసి కాజేయాలని చూస్తుందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం,శాశ్విత,పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ జీవో నెంబర్ 12 ను ఇచ్చి 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు.అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎస్ సి హెల్త్ చెకప్ పేరుతో 450 కోట్లు కాజేశారని అన్నారు. కార్మికులకు మాత్రం ఇవ్వాల్సిన నష్టపరిహారాలు వేల సంఖ్యలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించి తీరిక ప్రభుత్వానికి అధికారులకు లేదని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ

## ప్రజలను, పార్టీలను మోసగించడంలో అరికెపూడి గాంధీ ఘనుడు....

**గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని.. చేసేది ఆక్రమణలా..?....**

**భూ ఆక్రమణలపై కాంగ్రెస్ సర్కార్ వెనకడుగు వెనుక మతలభేంటీ..?...**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : పార్టీ మారిన ఎమ్మెల్యేకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు పేదోడికి పదేళ్ల కేసీఆర్ పాలనలో శ్రీరామ రక్షగా కేటీఆర్ అండగా నిలిచారు అన్ని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ ఆక్రమణలపై వస్తున్నఆరోపణలు నిజమేననేలా అరికెపూడి గాంధీ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సైతం దొంగలకు సహకరిస్తూ, పేదలకు కూడు, గూడు లేకుండా చేస్తుందన్నారు. గాజులరామారంలోని భూ ఆక్రమణలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకాడటం వెనుక మతలభేంటీ..? అని ప్రశ్నించారు. పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చిన హైడ్రా, ఆ భూమి పక్కనే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆక్రమించినట్లుగా వస్తున్న సర్వే నెంబర్ 307ని భూములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని.. చేసేది అక్రమాలు, ఆక్రమణలా..? అని ప్రశ్నించారు. ప్రజలు గెలిపిస్తే పార్టీ మారి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాస్తులను కాపాడుకునేందుకు పార్టీ మారారా..? అని ప్రజలు చర్చించుకుటున్నారని వెల్లడించారు. ప్రజలను, పార్టీలను మోసగించడంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఘనుడిగా కీర్తించబడుతున్నారని స్పష్టం చేశారు. ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ఉందన్నారు. పేదల తరుపున ఎప్పుడూ అండగా ఉంటూ వస్తున్నది కేవలం భారాస మాత్రమేనన్నారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క పేదవారికి అన్యాయం జరగకుండా కేసీఆర్ శ్రీరామ రక్షగా నిలిచారని గుర్తు చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై, అక్రమాలపై పోరాటం సాగిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

## మిర్యాలగూడ పట్టణం వైష్ణవి గ్రాండ్ హొటల్ లో
## భారీ దొంగతనం కేసులో అంతరాష్ట్ర దొంగల ముఠాలోని ముగ్గురి అరెస్టు

రూ. 66.5లక్షలు, 3మొబైల్స్, బైక్ స్వాధీనం

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న నల్గొండ జిల్లా పోలీసులు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



మిర్యాలగూడ సెప్టెంబర్ 23:-( వార్త మిర్రర్) ముగ్గురు అంతరాష్ట్ర దొంగల అరెస్టు చేసి రూ.66.50లక్షల నగదు, ఒక బైక్, స్క్రూ డ్రైవరు, సుత్తి, మూడు సెల్ ఫోన్లు డబ్బు దాచుటకు వాడిన నల్లటి బ్యాగ్ ను కూడా స్వాధీనం చేసుకున్నామని నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూనల్గొండ జిల్లా మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని వైష్ణవి గ్లాండ్ హొటల్ లో ఈ నెల 5, 6 అర్ధరాత్రి జరిగిన దొంగతనం కేసులో రూ.80 లక్షల చోరి జిల్లాలో సంచలనం కలిగించినదన్నారు. కేసులో ఎలాంటి ఆధారాలు దొరకకుండా నేరస్తులు జాగ్రతలు తీసుకున్నారన్నారు.భారీ దొంగతనంను ఛాలెంజ్ గా తీసుకుని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖరరాజు, పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్టక్టర్ జితేంద్రరెడ్డి మిర్యాలగూడ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణరావు, హాలియా సీఐ సి.సతీష్ రెడ్డి, ఎస్ఐ డి. విజయ్ కుమార్, మిర్యాలగూడ ఒన్ టౌన్ సిబ్బంది, సీసీఎస్ సిబ్బంది లతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.ప్రత్యేక బృందాలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ టౌన్, సూర్యపేట జిల్లా, జగ్గయపేట, ఖమ్మం జిల్లాలలో, సీసీ కెమెరాలు పరిశీలించి ఆంధ్రప్రదేశ్, రాజస్తాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటించి, అత్యాదునిక సాకేంతిక పరిజ్ఞానంతో సునిశిత పరిశోధన చేసి నేరానికి పాల్పడిన దొంగల ముఠాను రాజస్థాన్ రాష్ట్రం, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలకు సంబందించిన అత్యంత సమస్యాత్మక ప్రాంతానికి సంభందించిన వారిగా గుర్తించారన్నారు. ప్రత్యేక పోలీసు బృందాలు దొంగల ముఠాపై నిఘా ఏర్పాటు చేసి ముఠా సభ్యులు దొంగతనం చేసిన డబ్బును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటలో ఉంచారని సొమ్మును తీసుకోవడానికి జగయ్యపేట కు వస్తున్నారని నమ్మదగిన సమాచారం తెలుసుకొని వల పన్ని ముగ్గురు నిందితులను అదుపులోనికి తీసుకుని విచారించగా వైష్ణవి గ్రాండ్ హొటల్లో దొంగతనానికి పాల్పడినది తామేనని ఒప్పుకోగా వారిని అరెస్టు చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నామ్మన్నారు.నిందితులంతా రాజస్థానీలనిమహమ్మద్ రహీం ఖాన్ టీ స్టాల్ వ్యాపారం, గ్రామం: కోర్కా, గ్రామం, రానివాడ మండలం, జూలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం,ఇక్బాల్ ఖాన్ సౌత్ ఇండియన్ టిఫిన్ సెంటర్ వ్యాపారం, పోన్రావు గ్రామం, సాయిలా మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.లాలూ ఖాన్ టీ స్టాల్ వ్యాపారం, గ్రామం పోగ్రావు గ్రామం, సాయిలా మండలం, జాలురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం.ప్రధాన నిందితుడు మహమ్మద్ రహీం ఖాన్ టీ స్టాల్ వ్యాపారం, గ్రామం, కోర్కా గ్రామం, రానివాడ మండలం, జులురు జిల్లా, రాజస్థాన్ రాష్ట్రం నేరస్తుడు గతంలో కొంతకాలం మిర్యాలగూడ పట్టణంలోని వివిధ ప్రాంతాలతో పాటు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు టీ స్టాల్ లో టీ మాస్టర్ గా పనిచేసి వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ కు సంబందించిన లావాదేవిల వివరాలు డబ్బులుండే చోటు వివరాలను తెలుసు కొని పెద్ద మొత్తంలో డబ్బు దొంగాలించాలనే దురుద్దేశంతో పదకం రచించి రాజస్తాన్ కు చెందిన మిత్రులైన పాతనేరస్తుడు ఇక్బాల్ ఖాన్, లాలూ ఖాన్ లతో చోరి విషయాన్నీ వారికీ తెలియ పరిచి రహీమ్ ఖాన్ ప్రస్తుతం నివస్తున్న దుర్గాపురం కాలనీ జగ్గయ్యపేటకు పిలిపించుకున్నారన్నారు. ముగ్గురు నేరస్తులు కలిసి చోరి వ్యూహ రచనలో భాగంగా ఒక హొండా బైక్ పైన ముగ్గురు కలిసి మిర్యాలగూడకు ఈ నెల 5 సాయంత్రం చేరుకొని రెక్కీ నిర్వహించి రాత్రి ఒంటి గంటల సమయంలో ప్రజాసంచారం లేని సమయంలో పాతనేరస్తుడు ఇక్బాల్ ఖాన్ ను చోరి చేసేందుకు హొటల్ లోనికి పంపించి మిగితా ఇద్దరు హొటల్ బయట కాపలాగా ఉండి నేరం జరిగిన వెంటనే ముగ్గురు కలిసి హొండా బైక్ పై దుర్గాపురం కాలనీ జగ్గయ్య పేటకు వెళ్ళిపోయారన్నారు. తరువాత అవసరాల నిమిత్తం కొంత డబ్బును ముగ్గురు పంచుకొని వారివారి సొంత గ్రామాలకు వెళ్లారన్నారు. తీసుకువేల్లిన డబ్బును జల్సాలకు ఖర్చు చేసి, తిరిగి దుర్గాపురం కాలనీ జగ్గయ్య పేట రూమ్ లో దాచిన మిగిత డబ్బు పంచుకోవడం కోసం జగ్గయ్యపేటలోని తన ఇంటికి రాగ నమ్మదగిన సమాచారం మేరకు వారిని అదుపులోనికి తీసుకున్నామన్నారు.కేసును చేదించడంలో ప్రతేక ప్రతిభ కనపరిచిన డి ఎస్పీ కె.రాజశేఖరరాజు, ఇన్స్పెక్టర్ సిసిఎస్, నల్గొండ ఎం. జితేందర్ రెడ్డి, మిర్యాలగూడ ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం.నాగభూషణ రావు, సతీష్ రెడ్డి, ఇన్స్పెక్టర్ హాలియా సతీష్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ టూ టౌన్ సోమనర్సయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రంజీత్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ సిసిఎస్, విజయ్ కుమార్, జి. విష్ణు వర్ధన గిరి, హెడ్ కానిస్టేబుల్, రామ్ ప్రసాద్, వహీద్ పాషా, వెంకట్, సాయి, విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి, మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్ ను జిల్లా ఎస్పీ పవర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసపత్రాలను రివార్డ్ ను ప్రకటించారు.



## రెండవ రోజు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23

దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకున్నారు. శ్రీ దుర్గ నవరాత్రుల లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో భవాని సేన, దుర్గా ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదిశంకరాచార్యులు ఆరాధించిన ఈ గాయత్రీ దేవిని దర్శినంత మాత్రానే మనసు పులకితమౌతుంది. దైవ శక్తులకే మూలాధారం అయిన శ్రీ గాయత్రీ మాతను భక్తులు దర్శించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు.



## కిష్టంపేటలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట లో మంగళవారం రోజున పల్లె దవాఖానా డాక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు, జలుబు, జ్వరం, షుగర్, రక్త పరీక్షలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సత్య వేద, ఏఎన్ఎం జ్యోతి, కార్యదర్శి వేణుగోపాల్, ఆశకార్యకర్తలు మద్దెల లావణ్య, అన్నపూర్ణ, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక తహసిల్దార్ కి చేనేత రుణమాఫీ గురించి వినతి అందజేసిన పద్మశాలి చేనేత కార్మికులు

సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 23,( వార్త మిర్రర్):

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత జన సమాఖ్య జిల్లా శాఖ సంగిశెట్టి లక్ష్మీనారాయణ,ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్,కి చేనేత కార్మికులు అందరూ కలిసి చేనేత రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చేనేత కార్మికుల నేసిన వస్త్రాలు అమ్ముడుపోక పూట గడవక డు పేదరికంలో జీవిస్తున్నారని,తక్షణమే చేనేత కార్మికుల బ్యాంకుల రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పత్రికా విలేఖరి సింగం కృష్ణ,గంజి వెంకటేశం,ఏలే నరసింహ్మా,విడం వెంకటేశం,పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,వంగరి వెంకయ్య,చేనేత కార్మికులు,తదితరులు,పాల్గొన్నారు.



## 30 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమికి పట్టా పుస్తకాలు ఇప్పించినందుకు సబ్ కలెక్టర్కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 23:- (వార్త మిర్రర్) పట్టాదారు పాస్ పుస్తకాలు ముప్ఫయ్యేళ్ల చేతికోచ్చిన ఆనందంతో మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన 20మంది రైతులు మంగళవారం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటూ పట్టా పాస్ పుస్తకాలు లేవని సబ్ కలెక్టర్ అమిత్ కృషితో పాస్ పుస్తకాలు మంజూరు కావడం జరిగిందని సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.




## రైతులకు సబ్సిడీ వేరు శనగలు పంపిణీ

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి సెప్టెంబర్ 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- రైతులను అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం కల్వకుర్తి మార్కెట్ యార్డులో చైర్మన్ మనీలాసంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో రైతులకు ఎమ్మెల్యే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా రైతులకు ఈ సబ్సిడీ అందించడం అదేవిధంగా ఆరు సీజన్ లు పంటలు పండించుకోవడానికి రేవంత్ ప్రభుత్వం ముందుకు వచ్చిందని, పండించిన పంటను ప్రభుత్వమే కొంటుందని, రైతులు రైతులు అధిక దిగుబడిని సాధించి అధిక లాభాన్ని అర్జించాలని అన్నారు. నేను కల్వకుర్తి అభివృద్ధి కోసమే పని చేస్తానని ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోనని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఎస్ఎన్డిపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 :

మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్ఎన్డిపి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎస్ ఎన్ డి పి ట్రంక్ లైన్ పనుల పురోగతిని సమీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మొదటి విడతలో ఎన్ని ట్రంక్ లైన్ పనులు పూర్తయ్యాయి, ఎన్ని పనులు ఇంకా పూర్తి కాలేదు అన్న వివరాలు సేకరించారు. రెండో విడతలో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు హయాంలో మంజూరైన నిధులతో ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పనులు ఇంకా మొదలుకాలేదు, దానికి గల కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారుట్రంక్ లైన్ పనులపై కోర్టు కేసులు వేసిన వారి జాబితా కూడా తెప్పించుకుని, వాటి స్థితిగతులపై అధికారులను ప్రశ్నించారు.అంతేకాకుండా, వర్షాకాలం తగ్గుముఖం పట్టిన వెంటనే విజయదశమి తర్వాత బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని పెండింగ్లో ఉన్న ఎస్ ఎన్ డి పి ట్రంక్ లైన్ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డిపి అధికారులు పాల్గొన్నారు.

## ఈదులగూడ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార విలువలపై అవగాహన





మిర్యాలగూడ , సెప్టెంబర్ 23:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ ఐసీడీసిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో ఇస్లాంపురం సెక్టార్ లోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రంలో షెడ్యూల్ లో భాగంగా మంగళవారం స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పౌష్టిక ఆహార పదార్థాల వినియోగంపై అవగాహనస్థానిక వంటలు స్వయంగా తయారు చేయడం ప్రోత్సహించడానికి సమావేశం నిర్వహించి అంగన్వాడి కేంద్రంలోని బొమ్మల ప్రదర్శన చేసి బొమ్మలతో పిల్లలకు ఆట, పాట, కథలు చెప్తూ పిల్లల మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధమైన బోధన గురించి వివరించారు. తదుపరి పురుషులతో వంటలపోటి నిర్వహించారు. చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో పోషకాహార ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, అంగన్వాడీ టీచర్స్ లలితమ్మ, పార్వతి, రామానుజమ్మ, రజిత, వసియా లక్ష్మీ, పార్వతమ్మ, లక్ష్మి,ఆశ వర్కరు, కిషోర బాలికలులబ్ధిదారులు పెద్దలు పాల్గొన్నారు.

## ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు రద్దు

### - రేవంత్ సర్కార్ ఇండ్ల పేరుతో నయా మోసం

### - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి సెప్టెంబర్ 27 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఆమనగల్ మున్సిపల్ లోని పులకంటి మైసయ్యకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఒక లక్ష రూపాయల బిల్లు ఇచ్చినా తర్వాత ఇంటిని రద్దు చేస్తున్నాం ఒక లక్ష రూపాయల డబ్బులు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్న దాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఖండిస్తున్నామని తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ది దారునీ ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్లో లబ్ది పొందాలనే దురుద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మరో కొత్త నాటకం తెరపైకి తెచ్చి జడ్పీటీసీ , ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారనితెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం చాలా మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి రద్దు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక ఎమ్మెల్యే కి చిత్త శుద్ధి ఉంటే కల్వకుర్తి నియోజకవర్గం లో అనుమతులు ఇచ్చి రద్దు చేసిన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఉప్పల వెంకటేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ అధ్యక్షులు పత్యా నాయక్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్, మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్, వెంకటేష్,వరకుప్పల గణేష్, శంకర్,విక్రమ్, కిషోర్, నాగిళ్ల జగన్,జ్యోతయ్య, సొమ్ల, కటికల శేఖర్, దారమోని గణేష్,రమేష్ గౌడ్,శేఖర్,సతీష్,మహేష్ నేత,విమల, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి కులమత భేదాలు లేకుండా సహాయ సహకారాలు అందించాలి




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 23తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవాస భారతీయులకు ఎలాంటి కులమత బేధాలు లేకుండా సహయ సహకారాలు అందించాలని "ప్రవాసీ ప్రజావాణి" తెలంగాణ రాష్ట్ర ఎన్నారై అడ్వైజర్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి,ఎమిరైట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి మహమ్మద్ బషీర్ అహ్మద్ లను సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) రియాద్ శాఖ ఉపాధ్యక్షులు మహమ్మద్ నూరుద్దీన్ కోరారు.సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా),రియాద్ శాఖ ఉపాధ్యక్షులు మహ్మద్ నూరుద్దీన్, స్వల్పకాలిక సెలవుపై ఆయన స్వస్థలం హన్మకొండకు వచ్చిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు ప్రవాసీ ప్రజావాణి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి కులమత బేధం లేకుండా అందరికి సహాయ సహకారాలు అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రవాస భారతీయుల గురించి తెలియజేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా సాటా ఫౌండర్ మల్లేశన్,సాటా రియాద్ అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ మరియు కోర్ టీం సభ్యులు, శర్వాణి విద్యాధరణి, కోకిల ఓత్సూరి,ప్రీతి చౌహాన్, సింగూ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, ముదిగొండ శంకర్, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ల, అబ్దుల్ నయీం,ఖయ్యూమ్, అయాజ్,ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), పెంటపాటి శ్రీ చరణ్ తదితరులు అభినందించారు.

## భారీ వర్షాల కారణంగా నీట మునిగిన కాలనీలలో పర్యటించిన.. కొప్పుల నర్సింహ్మా రెడ్డి..



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 : ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ శివారు ప్రాంతంలోని గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మునిగిన కాలనీలు లక్ష్మీ నగర్,లక్ష్మీ భవాని కాలనీ,పవనగిరి ఫేస్-1 మరయు బృందావన్ కాలనీలలో వర్షం కారణంగా శశాన వాటిక ప్రహరి గోడ కూలి ఏర్పడిన సమస్యలను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లక్ష్మీ నగర్ జాతీయ రహదారిపై నుండి వస్తున్న వర్షపు నీటి వల్ల ముంపు సమస్య తలెత్తుతోందని, వెంటనే నీటిని మళ్లించే చర్యలు జిహెచ్ఎంసి అధికారులు చేపట్టాలని కోరారు.లక్ష్మీ భవాని కాలనీ కొంతమంది అక్రమ నిర్మాణాలు, కబ్జాలు వలన నాలాలు మూసుకుపోయి ముంపు పెరుగుతోందని, హైడ్రా అధికారులు వెంటనే నాళాలను శుభ్రపరచి చెరువులోకి నీటిని మళ్లించేలా చూడాలని సూచించారు. పవనగిరి ఫేస్-1 వర్షపు ప్రవాహం వల్ల రోడ్లు తెగిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని, వెంటనే రోడ్డు ఫార్మేషన్ వేయాలని అధికారులను ఆదేశించారు. బృందావన్ కాలనీ యాదవుల స్మశాన వాటిక ప్రహరీ గోడ కూలిపోవడం వలన ప్రమాదకర పరిస్థితి ఏర్పడిందని, వెంటనే కొత్తగా గోడలు నిర్మించాలని అధికారులకు తెలియజేశానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సంజీవ రెడ్డి,సత్యం,సాయిలు గౌడ్,కోదండ సురేష్,రజనీకాంత్,నవీన్ రావు, రాజేందర్,సత్తిరెడ్డి, మహేందర్ రెడ్డి,రఘు రామ్,సతీష్,శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి లోతట్టు కాలనీలను పర్యవేక్షించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, కాంగ్రెస్ సీనియర్ నేత గణేష్ రెడ్డి

### లోతట్టు కాలనీలా వరద ముంపు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా

### ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాస్కి గౌడ్ హామీ



ఎల్బీనగర్,23 సెప్టెంబర్: ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లోతట్టు ప్రాంతాల కాలనీ ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి శక్తివంతన లేకుండా తనవంతు కృషి చేస్తానని టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధు యాష్కి గౌడు హామీ ఇచ్చారు. బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పూర్తిగా నీట మునిగిన కాలనీలను జిహెచ్ఎంసి డిఈ దామోధర్ రావు తో కలసి కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల తో చర్చించి శాశ్వత పరిష్కార మార్గాల గురించి ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ తో వివరించారు. మధుయాస్కీ గౌడ్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారుల బృందంతో కలిసి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించారు. లోతట్టు ప్రాంతాలకు చెందిన కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారులతో చర్చించి లోతట్టు ప్రాంతాల కాలనీవాసుల శాశ్వత పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసే విధంగా ఎల్బీనగర్ ఇన్చార్జి మధుయాష్ కి గౌడ్ దృష్టికి తీసుకెళ్తామని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేశ్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు వరద బాధితులకు హామీ ఇచ్చారు. వరద బాధితుల సమస్యలను తెలుసుకున్న వారిలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, విద్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన స్నేహమై నగర్, అఖిలాండేశ్వర నగర్, మైల్ స్టోన్ కాలనీ, హరిహరపురం, వినూత్న ఎంక్లేవ్, మహాలక్ష్మీ నగర్ తదితర కాలనీలలో సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించి వరద బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## చాకలి ఐలమ్మ.కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ఆవిష్కరణకు సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 : మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి చాకలి %ళి%చిట్యాల%రి% ఐలమ్మ మరియు నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ ల విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి ని ఆహ్వానించిన మహేశ్వరం మండల రజక,పద్మశాలి సంఘాల పెద్దలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## కొత్త బిజినెస్ కోసం చూస్తున్నారా? దీన్ని మించింది లేదు! పెట్టబడి తక్కువ.. లాభం ఎక్కువ!



బ్రాయిలర్ చికెన్ దొరికినంత ఈజీగా నాటుకోడి మాంసం దొరకదు. అందుకే మార్కెట్‌లో నాటుకోళ్లకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. తక్కువ పెట్టుబడితో బిజినెస్ స్టార్ట్ చేయాలనుకునేవాళ్లకు నాటుకోళ్ల పెంపకం చాలా లాభసాటి వ్యాపారం అని చెప్పొచ్చు. మరి ఈ బిజినెస్ ఎలా స్టార్ట్ చేయాలో ఫుల్ డీటెయిల్స్ తెలుసుకుందామా?నాటు కోడి మాంసం ఒకసారి రుచి చూస్తే.. ఇక వదలరు. బ్రాయిలర్ కోళ్లతో పోలిస్తే.. నాటు కోడి గుడ్లు, మాంసం చాలా టేస్టీగా ఉండడమే కాకుండా చాలా హెల్దీ కూడా. అందుకే మార్కెట్లో దీనికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. కొత్తగా బిజినెస్ పెట్టాలనుకునేవాళ్లకు దీన్ని మించిన ఆప్షన్ లేదు. అసలు ఈ బిజినెస్ ఎలా స్టార్ట్ చేయాలి? లాభం ఎంత ఉంటుంది? వంటి వివరాలు ఇప్పుడు చూద్దాం..మంచి లాభంనాటుకోళ్ల బిజినెస్ చేయడానికి 3 నుంచి 4 లక్షల పెట్టుబడి సరిపోతుంది. కొంత ఓపెన్ ప్లేస్ లేదా షెడ్ వంటివి ఉంటే చాలు. సులువుగా కోళ్లు పెంచుతూ లాభాలు ఆర్జించొచ్చు. మార్కెట్లో ఒక్కో నాటు కోడి ధర సుమారుగా రూ. 700 నుంచి రూ. 1000 వరకూ ఉంటుంది. నెలకు ఒక వంద కోళ్లు అమ్మినా.. నెలకు రూ. లక్ష వరకూ లాభం ఉంటుంది. అయితే నాటు కోళ్లు పెంచడంలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి.రకాన్ని బట్టి రేటు..బ్రాయిలర్ కోళ్లతో పోలిస్తే.. నాటు కోడి పెరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. కోడి పిల్ల నుంచి పెద్ద కోడి అవ్వడానికి వరకు సుమారు 6 నెలల పైగా పడుతుంది. ఈ కోళ్లకు సజ్జలు, రాగులు, జొన్నల వంటి మంచి ఫుడ్ పెట్టాల్సి ఉంటుంది. రోగాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నాటుకోళ్లలో వానరాజా, గిరి రాజా, రాజశ్రీ, కడకనాథ్, స్వర్ణ దార, సోనాలి.. ఇలా పలు రకాలుంటాయి. కోడి రకం, బరువుని బట్టి ధర మారుతుంటుంది. ఈ కోళ్లను తమిళనాడు, కేరళ, బెంగుళూరు, వంటి ప్రాంతాలకు కూడా ఎగుమతి చేసే వాళ్లున్నారు.గుడ్లు కూడా..ఇకపోతే నాటు కోడి గుడ్డుకి కూడా మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. నాటు కోళ్లు బ్రాయిలర్ల కంటే ఎక్కువ గుడ్లు పెడతాయి. ఈ గుడ్డులో ఎక్కువ ప్రొటీన్లు, విటమిన్లు ఉంటాయి. అందుకే వీటి రేటు ఎక్కువ. కాబట్టి ఈ బిజినెస్ లో ఉన్నవాళ్లు నాటు కోడి మాంసంతో పాటు, గుడ్లను విక్రయిస్తూ కూడా డబ్బులు సంపాదించవచ్చు.

## మీ కారు మైలేజీ ఎలా పెంచుకోవాలి? ఎవ్వరు చెప్పని బెస్ట్ ట్రిక్స్!



చాలా మంది తమ కారు మైలేజీ ఇవ్వడం లేదని బాధపడుతుంటారు. కానీ కొన్ని చిట్కాలను పాటిస్తే అద్భుతమైన మైలేజీ ఇస్తుందని చెబుతున్నారు టెక్ నిపుణులు. చిన్న చిన్న అలవాట్లు మీ కారు మైలేజీని మెరుగుపరుస్తాయి. సులభమైన, ప్రభావవంతమైన చిట్కాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. వీటిని పాటించడం.. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల మధ్య ప్రతి కారు యజమాని తన కారు మంచి మైలేజీని ఇవ్వాలని కోరుకుంటాడు. తద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయాణించవచ్చు. చిన్న చిన్న అలవాట్లు మీ కారు మైలేజీని మెరుగుపరుస్తాయి. సులభమైన, ప్రభావవంతమైన చిట్కాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. వీటిని పాటించడం ద్వారా మీరు మీ కారు మైలేజీని పెంచుకోవచ్చంటున్నారు టెక్ నిపుణులు. ఇంజిన్ లైఫ్‌ను కూడా పొడిగించవచ్చు. ఆటో మొబైల్ టెక్నీషియన్స్ తెలిపిన వివరాల ప్రకారం..ఇది కూడా చదవండి: %ూవఅంఱశీఅ ూఎష్ట్రవఎవ%: కేవలం రూ.210 డిపాజిట్ చేస్తే చాలు నెలకు రూ.5,000 పెన్షన్!సరైన గేర్‌లో డ్రైవ్ చేయండి:తక్కువ వేగంతో హై గేర్‌ను లేదా అధిక వేగంతో తక్కువ గేర్‌ను ఉపయోగించడం వల్ల ఇంజిన్‌పై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. అలాగే ఇంధన వినియోగం పెరుగుతుంది. అందుకే ఎల్లప్పుడూ సరైన గేర్‌లోనే డ్రైవ్ చేయండి.ఇవి కూడా చదవండిఆకస్మిక బ్రేకింగ్, వేగవంతమైన ఎక్సలేటర్‌ను నివారించండి:ఎక్సలేటర్ వేగంగా వేయడం, ఆకస్మిక బ్రేకింగ్ ఇంజిన్‌పై ఒత్తిడిని పెంచుతుంది. ఇది మైలేజీని తగ్గిస్తుంది. నెమ్మదిగా వేగవంతం చేయడం, బ్రేకింగ్ చేయడం వల్ల ఇంధనం ఆదా అవుతుంది.టైర్లలో సరైన గాలి:టైర్లలో గాలి తక్కువగా ఉండటం వల్ల వాహనాన్ని లాగడానికి ఎక్కువ శక్తి అవసరం. టైర్లలో సరైన గాలి లేని కారణంగా ఇంజిన్‌పై అదనపు ఒత్తిడి పడుతుంది. దీని ఫలితంగా మైలేజ్ తగ్గుతుంది.ఓవర్‌లోడింగ్‌ను నివారించండి:వాహనంలో అవసరమైన దానికంటే ఎక్కువ సామాను లేదా వ్యక్తులను తీసుకెళ్లవద్దు. ఓవర్‌లోడ్ అయినప్పుడు ఇంజిన్ ఎక్కువ ఇంధనాన్ని వినియోగిస్తుంది. దీని వల్ల మైలేజ్ తగ్గుతుంది.

# ఇప్పుడు 99 శాతం వస్తువులు 5 శాతం జీఎస్టీ పరిధిలోకి.. మరింత చౌకగా..

శక్తిని ఆరాధించే పండుగ అయిన నవరాత్రి ఈ రోజు ప్రారంభమైంది. పండుగ మొదటి రోజు నుండి దేశం స్వయం నిర్భర భారతదేశం ప్రచారం వైపు మరో ముఖ్యమైన, ప్రధానమైన అడుగు వేస్తుంది. సెప్టెంబర్ 22వ తేదీ సూర్యోదయంతో జీఎస్టీ సంస్కరణలు..జీఎస్టీ సంస్కరణలు 22 సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వచ్చాయి. దీని కింద 12-28% పన్ను శ్లాబులు రద్దు చేసింది కేంద్రం. అలాగే 5-18% శ్లాబులు మాత్రమే ఉంటాయి. జీఎస్టీ సంస్కరణ ప్రయోజనాలను వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, నవరాత్రి మొదటి రోజు నుండి 99% వస్తువులు ఇప్పుడు 5% శ్లాబులోకి వస్తాయని, అవి చౌకగా మారుతాయని అన్నారు. ఇది మీ పొదుపును పెంచుతుంది. అలాగే మీరు మీకు నచ్చిన వస్తువులను సులభంగా కొనుగోలు చేయవచ్చు. దేశంలోని పేదలు, మధ్యతరగతి, యువత, రైతులు, మహిళలు భారీ ప్రయోజనాలను పొందుతారు. ఈ జీఎస్టీ తగ్గింపులో ఆహార పదార్థాలు, రోజువారీ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ, ఫిజికల్ సర్వీసెస్‌లు, ఇంటి నిర్మాణ ఖర్చులు, ఆటో మొబైల్స్, కార్లు, బైక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, పాల ధరలు ఇలా రోజువారీగా ఉపయోగించే వస్తువులతో పాటు మరెన్నో వస్తువుల ధరలు తగ్గాయి.ఇది కూడా చదవండి: %ూఝతీ ూజం%: కళ్లు చెదిరే ఆఫర్లు.. 70 శాతం డిస్కౌంట్‌తో స్మార్ట్ టీవీలు!శక్తిని ఆరాధించే పండుగ అయిన నవరాత్రి ఈ రోజు ప్రారంభమైంది. పండుగ మొదటి రోజు నుండి దేశం స్వయం నిర్భర భారతదేశం ప్రచారం వైపు మరో ముఖ్యమైన, ప్రధానమైన అడుగు వేస్తుంది. సెప్టెంబర్ 22వ తేదీ సూర్యోదయంతో జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చాయి. జీఎస్టీ పొదుపు పండుగ దేశవ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ మార్పు మీ పొదుపును పెంచుతుంది. అలాగే మీకు కావలసిన వస్తువులను కొనుగోలు చేయడాన్ని సులభతరం చేస్తుంది.ఇవి కూడా చదవండఇది కూడా చదవండి: : ఐదేళ్లు కడితే చాలు.. జీవితాంతం నెల నెలా రూ.15 వేలు.. అద్భుతమైన పాలసీ!నెక్ట్స్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణ పేదలు, మధ్యతరగతి నుండి యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకుల వరకు అందరికీ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని మోదీ చెప్పారు. పండుగల సీజన్‌లో ప్రతి ఒక్కరి ఇది తీపి కబురే. ఈ మార్పు దేశంలోని ప్రతి కుటుంబంలో ఆనందాన్ని పెంచుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ మార్పులు భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. అవి ప్రజలకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడంలో ఉపశమనం కలిగించడమే కాకుండా, వ్యాపారాన్ని సులభతరం చేస్తాయి. అలాగే పెట్టుబడిని ఆకర్షణీయంగా చేస్తాయి. అదనంగా అవి ప్రతి రాష్ట్రాన్ని అభివృద్ధి పోటీలో సమాన భాగస్వామిగా చేస్తాయన్నారు.ఇది కూడా చదవండి: %ూవఅంఱశీఅ ూఎష్ట్రవఎవ%: కేవలం రూ.210 డిపాజిట్ చేస్తే చాలు నెలకు రూ.5,000 పెన్షన్!99% రోజువారీ వస్తువులు చౌకగా లభిస్తాయి:దేశంలో జీఎస్టీ శ్లాబులు, రేట్లలో మార్పులకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ప్రసంగంలో దేశంలో ఇప్పుడు రెండు జీఎస్టీ శ్లాబులు మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు. 5%, 12%, 18%, 28% శ్లాబుల పరిధిలోకి వచ్చే వస్తువులు ఈ రెండు వర్గాలలోకి వస్తాయని, దీనివల్ల అవి చౌకగా ఉంటాయని పేర్కొన్నారు. రోజువారీ ఉపయోగం కోసం ఉపయోగించే చాలా వస్తువులు చౌకగా మారుతాయని, ఆహారం, పానీయాల నుండి మందుల వరకు అనేక ముఖ్యమైన వస్తువులు పన్ను రహితంగా ఉంటాయని లేదా 5% పన్ను మాత్రమే ఆకర్షిస్తాయి.99% రోజువారీ వస్తువులు ఇప్పుడు చౌకగా మారతాయి. ఎందుకంటే అవన్నీ 5% పన్ను పరిధిలోకి వస్తాయి. ఈ మార్పు పేదలు, మధ్యతరగతి వారికి డబుల్ బొనాంజాగా మోదీ అభివర్ణించారు.జీఎస్టీ అమలు తర్వాత దేశంలో వచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ 2017 సంవత్సరంలో భారతదేశం జీఎస్టీ వైపు అడుగులు వేసినప్పుడు అది పాత చరిత్రను మార్చి కొత్త చరిత్రను సృష్టించడం ప్రారంభించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనికి ముందు దేశ పౌరుల నుండి వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ అమ్మకపు పన్ను నుండి ఎక్సైజ్ పన్ను వరకు వివిధ పన్నుల వలయంలో చిక్కుకున్నారని అన్నారు మోదీ.ఇప్పుడు 99 శాతం వస్తువులు 5 శాతం జీఎస్టీ పరిధిలోకి.. మరింత చౌకగా..జీఎస్టీ సంస్కరణలు 22 సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వచ్చాయి. దీని కింద 12-28% పన్ను శ్లాబులు రద్దు చేసింది కేంద్రం. అలాగే 5-18% శ్లాబులు మాత్రమే ఉంటాయి. జీఎస్టీ సంస్కరణ ప్రయోజనాలను వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, నవరాత్రి మొదటి రోజు నుండి 99% వస్తువులు ఇప్పుడు 5% శ్లాబులోకి వస్తాయని, అవి చౌకగా మారుతాయని అన్నారు. ఇది మీ పొదుపును పెంచుతుంది. అలాగే మీరు మీకు నచ్చిన వస్తువులను సులభంగా కొనుగోలు చేయవచ్చు. దేశంలోని పేదలు, మధ్యతరగతి, యువత, రైతులు, మహిళలు భారీ ప్రయోజనాలను పొందుతారు. ఈ జీఎస్టీ తగ్గింపులో ఆహార పదార్థాలు, రోజువారీ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ, ఫిజికల్ సర్వీసెస్‌లు, ఇంటి నిర్మాణ ఖర్చులు, ఆటో మొబైల్స్, కార్లు, బైక్‌లు, ఎలక్ట్రిక్ వాహనాలు, పాల ధరలు ఇలా రోజువారీగా ఉపయోగించే వస్తువులతో పాటు మరెన్నో వస్తువుల ధరలు తగ్గాయి.ఇది కూడా చదవండి: %ూఝతీ ూజం%: కళ్లు చెదిరే ఆఫర్లు.. 70 శాతం డిస్కౌంట్‌తో స్మార్ట్ టీవీలు!శక్తిని ఆరాధించే పండుగ అయిన నవరాత్రి ఈ రోజు ప్రారంభమైంది. పండుగ మొదటి రోజు నుండి దేశం స్వయం నిర్భర భారతదేశం ప్రచారం వైపు మరో ముఖ్యమైన, ప్రధానమైన అడుగు వేస్తుంది. సెప్టెంబర్ 22వ తేదీ సూర్యోదయంతో జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చాయి. జీఎస్టీ పొదుపు పండుగ దేశవ్యాప్తంగా



ప్రారంభమైంది. ఈ మార్పు మీ పొదుపును పెంచుతుంది. అలాగే మీకు కావలసిన వస్తువులను కొనుగోలు చేయడాన్ని సులభతరం చేస్తుందినెక్ట్స్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణ పేదలు, మధ్యతరగతి నుండి యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకుల వరకు అందరికీ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని మోదీ చెప్పారు. పండుగల సీజన్‌లో ప్రతి ఒక్కరి ఇది తీపి కబురే. ఈ మార్పు దేశంలోని ప్రతి కుటుంబంలో ఆనందాన్ని పెంచుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ మార్పులు భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. అవి ప్రజలకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడంలో ఉపశమనం కలిగించడమే కాకుండా, వ్యాపారాన్ని సులభతరం చేస్తాయి. అలాగే పెట్టుబడిని ఆకర్షణీయంగా చేస్తాయి. అదనంగా అవి ప్రతి రాష్ట్రాన్ని అభివృద్ధి పోటీలో సమాన భాగస్వామిగా చేస్తాయన్నారు.ఇది కూడా చదవండి: %ూవఅంఱశీఅ ూఎష్ట్రవఎవ%: కేవలం రూ.210 డిపాజిట్ చేస్తే చాలు నెలకు రూ.5,000 పెన్షన్!99% రోజువారీ వస్తువులు చౌకగా లభిస్తాయి:దేశంలో జీఎస్టీ శ్లాబులు, రేట్లలో మార్పులకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన ప్రసంగంలో దేశంలో ఇప్పుడు రెండు జీఎస్టీ శ్లాబులు మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు. 5%, 12%, 18%, 28% శ్లాబుల పరిధిలోకి వచ్చే వస్తువులు ఈ రెండు వర్గాలలోకి వస్తాయని, దీనివల్ల అవి చౌకగా ఉంటాయని పేర్కొన్నారు. రోజువారీ ఉపయోగం కోసం ఉపయోగించే చాలా వస్తువులు చౌకగా మారుతాయని, ఆహారం, పానీయాల నుండి మందుల వరకు అనేక ముఖ్యమైన వస్తువులు పన్ను రహితంగా ఉంటాయని లేదా 5% పన్ను మాత్రమే ఆకర్షిస్తాయి.99% రోజువారీ వస్తువులు ఇప్పుడు చౌకగా మారతాయి. ఎందుకంటే అవన్నీ 5% పన్ను పరిధిలోకి వస్తాయి. ఈ మార్పు పేదలు, మధ్యతరగతి వారికి డబుల్ బొనాంజాగా మోదీ అభివర్ణించారు.జీఎస్టీ అమలు తర్వాత దేశంలో వచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ 2017 సంవత్సరంలో భారతదేశం జీఎస్టీ వైపు అడుగులు వేసినప్పుడు అది పాత చరిత్రను మార్చి కొత్త చరిత్రను

# ఈ విషయాలు తెలుసుకోకుండా ఈవీ కొంటే.. ఇబ్బందులు తప్పవు!

ప్రస్తుతం ఈవీల ట్రెండ్ నడుస్తోంది. సిటీల్లోనే కాకుండా టౌన్స్ లో ఉండేవాళ్లు కూడా మెల్లగా పెట్రోల్ స్కూటీలకు బదులు ఈవీలకు షిఫ్ట్ అవుతున్నారు. అయితే కొత్తగా ఈవీ కొనాలనుకునే వాళ్లు తప్పకుండా కొన్ని విషయాలు తెలుసుకోవాలి లేకపోతే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.ప్రస్తుతం దేశంలో సుమారు 56 లక్షల ఈవీలు నడుస్తున్నాయని ఒక అంచనా.పెట్రోల్ ఖర్చు కలిసొస్తుందని లేదా నడపడానికి ఈజీగా ఉంటందున్న ఉద్దేశంతో చాలామంది ఈవీలు తీసుకుంటున్నారు. పైగా మార్కెట్లోకూడా రకరకాల ఈవీలు అందుబాటులో ఉన్నాయి. అయితే పెట్రోల్ బండి నుంచి ఎలక్ట్రిక్ బండికి మారేవాళ్లు ఈవీల గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. అవేంటంటే..ఇంజిన్ కాదు మోటర్‌పెట్రోల్ బండి వాడకానికి ఈవీల వాడకానికి చాలా తేడా ఉంటుంది. ముఖ్యంగా మీరు గమనించాల్సింది. ఇందులో ఉండేది ఇంజిన్ కాదు, మోటర్. అంటే కరెంట్ తో పనిచేసే మోటర్.. దీని పికప్, బ్రేకింగ్, స్పీడ్ పెట్రోల్ బండికి భిన్నంగా ఉంటాయి. కొనేముందు ఒకసారి టెస్ట్ రైడ్ చేసి మీకు సూట్ అవుతుందో లేదో చెక్ చేసుకుంటే మంచిది.రేంజ్ ను బట్టి నడపాలిఎలక్ట్రిక్ వాహనాల్లో ఉండే మరో తేడా.. రేంజ్. ఈవీలు వాడాలనుకునేవాళ్లు అది వేసుకుని ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లలేరని తెలుసుకోవాలి. ఈవీ ఛార్జింగ్ ను బట్టి ఎన్ని కిలోమీటర్లు వెళ్తుంది అనేది డిసైడ్ అయ్యి ఉంటుంది. మామూలు బైక్ నడిపేటప్పుడు కిలోమీటర్ల గురించిన ఆలోచన ఉండదు. కానీ ఈవీ విషయంలో అలా కాదు, ఎప్పటికప్పుడు రేంజ్ ను గమనిస్తూ నడపాల్సి ఉంటుంది. దీనికి అలవాటు అవ్వడానికి కొంత సమయం పడుతుంది.చెప్పినంత రేంజ్ రాదుఈవీల రేంజ్ విషయంలో గుర్తుంచుకోవాల్సిన మరో విషయం కంపెనీ చెప్పిన రేంజ్.. రియల్ లైఫ్ లో రాదు. కంపెనీ ఫుల్ ఛార్జ్ కు 120 కిలోమీటర్లు అని చెప్తే.. అందులో సగం అంటే సుమారు 60 నుంచి 70 మాత్రమే రియల్ రేంజ్ అని గుర్తుంచుకోవాలి. ఇది కూడా మీరు వెళ్లే స్పీడ్ రోడ్ కండిషన్ ను బట్టి మారుతుంటుంది.బ్యాటరీ ముఖ్యంఇకపోతే ఈవీలో ఉండే బ్యాటరీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దాని వ్యారెంటీని ఎప్పటికప్పుడు రిన్యువల్ చేయిస్తూ ఉండాలి. లేకపోతే బ్యాటరీ మార్చుకోడానికి 60 నుంచి 80 వేల వరకూ అవుతుంది.దూరాలు వెళ్లలేరుఈవీలు వాడేవాళ్లు దూరాలు వెళ్లాలంటే మధ్యలో ఛార్జింగ్ పెట్టుకునేందుకు వీలుందేమో చూసుకోవాలి. ఈవీ ఛార్జ్ అయిపోయి మధ్యలో ఆగిపోతే తోసుకెళ్లడం తప్ప మరో దారి ఉండదు. కాబట్టి ఛార్జింగ్ స్టేషన్స్ ను చుసుకుని లాంగ్ జర్నీస్ ప్లాన్ చేసుకోవాలి.మెయింటెనెన్స్ ఇలా..ఇకపోతే ఈవీల మెయింటెనెన్స్ డిఫరెంట్ గా ఉంటుంది. దీని సర్వీస్ కాస్ట్ ఎక్కువ. అలాగే బ్యాటరీ ఎప్పుడూ పూర్తిగా జీరో కాకుండా చూసుకోవాలి. ఎండకు వానకు దూరంగా ఉంచాలి. అలాగే ఇవి రిపేర్ వస్తే.. ఎక్కడపడితే అక్కడ చేయించే వీలుండదు. సర్టిఫైడ్ టెక్నీషియన్ దగ్గరకే వెళ్లాలి. ఈ విషయాలు తెలుసుకోకుండా ఈవీ కొంటే.. ఇబ్బందులు తప్పవు!ప్రస్తుతం ఈవీల ట్రెండ్ నడుస్తోంది. సిటీల్లోనే కాకుండా టౌన్స్ లో ఉండేవాళ్లు కూడా మెల్లగా పెట్రోల్ స్కూటీలకు బదులు ఈవీలకు షిఫ్ట్ అవుతున్నారు. అయితే కొత్తగా ఈవీ కొనాలనుకునే వాళ్లు తప్పకుండా కొన్ని విషయాలు తెలుసుకోవాలి లేకపోతే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.ాతీఱఅబప్రస్తుతం దేశంలో సుమారు 56 లక్షల ఈవీలు నడుస్తున్నాయని ఒక అంచనా.పెట్రోల్ ఖర్చు కలిసొస్తుందని లేదా నడపడానికి ఈజీగా ఉంటందున్న ఉద్దేశంతో చాలామంది ఈవీలు తీసుకుంటున్నారు. పైగా మార్కెట్లోకూడా రకరకాల ఈవీలు అందుబాటులో ఉన్నాయి. అయితే పెట్రోల్ బండి నుంచి ఎలక్ట్రిక్ బండికి మారేవాళ్లు ఈవీల గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. అవేంటంటే..ఇంజిన్ కాదు మోటర్‌పెట్రోల్ బండి వాడకానికి ఈవీల వాడకానికి చాలా తేడా ఉంటుంది. ముఖ్యంగా మీరు గమనించాల్సింది. ఇందులో ఉండేది ఇంజిన్ కాదు, మోటర్. అంటే కరెంట్ తో పనిచేసే మోటర్.. దీని పికప్, బ్రేకింగ్, స్పీడ్ పెట్రోల్ బండికి భిన్నంగా ఉంటాయి. కొనేముందు ఒకసారి టెస్ట్ రైడ్ చేసి మీకు సూట్ అవుతుందో లేదో చెక్ చేసుకుంటే మంచిది.రేంజ్ ను బట్టి నడపాలిఎలక్ట్రిక్ వాహనాల్లో ఉండే మరో తేడా.. రేంజ్. ఈవీలు వాడాలనుకునేవాళ్లు అది



వేసుకుని ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లలేరని తెలుసుకోవాలి. ఈవీ ఛార్జింగ్ ను బట్టి ఎన్ని కిలోమీటర్లు వెళ్తుంది అనేది డిసైడ్ అయ్యి ఉంటుంది. మామూలు బైక్ నడిపేటప్పుడు కిలోమీటర్ల గురించిన ఆలోచన ఉండదు. కానీ ఈవీ విషయంలో అలా కాదు, ఎప్పటికప్పుడు రేంజ్ ను గమనిస్తూ నడపాల్సి ఉంటుంది. దీనికి అలవాటు అవ్వడానికి కొంత సమయం పడుతుంది.చెప్పినంత రేంజ్ రాదుఈవీల రేంజ్ విషయంలో గుర్తుంచుకోవాల్సిన మరో విషయం కంపెనీ చెప్పిన రేంజ్.. రియల్ లైఫ్ లో రాదు. కంపెనీ ఫుల్ ఛార్జ్ కు 120 కిలోమీటర్లు అని చెప్తే.. అందులో సగం అంటే సుమారు 60 నుంచి 70 మాత్రమే రియల్ రేంజ్ అని గుర్తుంచుకోవాలి. ఇది కూడా మీరు వెళ్లే స్పీడ్ రోడ్ కండిషన్ ను బట్టి మారుతుంటుంది.బ్యాటరీ ముఖ్యంఇకపోతే ఈవీలో ఉండే బ్యాటరీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దాని వ్యారెంటీని ఎప్పటికప్పుడు రిన్యువల్ చేయిస్తూ ఉండాలి. లేకపోతే బ్యాటరీ మార్చుకోడానకి 60 నుంచి 80 వేల వరకూ అవుతుంది.దూరాలు వెళ్లలేరుఈవీలు వాడేవాళ్లు దూరాలు వెళ్లాలంటే మధ్యలో ఛార్జింగ్ పెట్టుకునేందుకు వీలుందేమో చూసుకోవాలి. ఈవీ ఛార్జ్ అయిపోయి మధ్యలో ఆగిపోతే తోసుకెళ్లడం తప్ప మరో దారి ఉండదు. కాబట్టి ఛార్జింగ్ స్టేషన్స్ ను చుసుకుని లాంగ్ జర్నీస్ ప్లాన్ చేసుకోవాలి. మెయింటెనెన్స్ ఇలా..ఇకపోతే ఈవీల మెయింటెనెన్స్ డిఫరెంట్ గా ఉంటుంది. దీని సర్వీస్ కాస్ట్ ఎక్కువ. అలాగే బ్యాటరీ ఎప్పుడూ పూర్తిగా జీరో కాకుండా చూసుకోవాలి. ఎండకు వానకు దూరంగా ఉంచాలి.

# ధరలు తగ్గినా ఇంకా పాత ధరలకే అమ్ముతున్నారా? ఇలా ఫిర్యాదు చేయండి.. కేంద్రం కొత్త వ్యవస్థ

%+ూ జశీఎజూశ్రీఖఱఅ్ం%: జీఎస్‌టి రేటు తగ్గింపు వల్ల వస్తువులు ప్రయోజనం పొందుతున్నాయా లేదా ఎక్కడ సమ్మతి జరుగుతుందో గుర్తించడంలో వినియోగదారులకు ఫిర్యాదు పోర్టల్ ప్రారంభించడం సహాయపడుతుందని పరిశ్రమ నిపుణులు అంటున్నారు. ఇది రిటైల్ స్థాయిలో పన్ను సంస్కరణను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుంది..శరన్నవరాత్రి సెప్టెంబర్ 22, 2025న ప్రారంభమైంది. ఈ రోజున కొత్త %+ూ% రేట్లు కూడా అమల్లోకి వచ్చాయి. దీని వలన షాంపూ, సబ్బు, బేబీ ఉత్పత్తులు, జీవిత, ఆరోగ్య బీమా, మరిన్ని వంటి అనేక రోజువారీ వస్తువులు చౌకగా ఉంటాయి. దేశవ్యాప్తంగా ఏకరీతి అమలును నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. తత్ఫలితంగా %+ూ% సంబంధిత ఫిర్యాదులను దాఖలు చేయడానికి ఒక పోర్టల్ ప్రారంభించింది. జీఎస్టీ సంస్కరణల తర్వాత అందుబాటులో ఉన్న కొత్త రేట్లు, బిల్లింగ్, డిస్కౌంట్లకు సంబంధించి మీరు మీ ఫిర్యాదు చేయవచ్చు.ఇది కూడా చదవండి: %ూఝతీ ూజం%: కళ్లు చెదిరే ఆఫర్లు.. 70 శాతం డిస్కౌంట్‌తో స్మార్ట్ టీవీలు!మీ ఫిర్యాదును ఇక్కడ నమోదు చేయండి:ఐదేళ్లు కడితే చాలు.. జీవితాంతం నెల నెలా రూ.15 వేలు.. బెస్ట్ పాలసీకొత్త వ్యవస్థ కింద జీఎస్టీ సంబంధిత ఫిర్యాదులను నమోదు చేయడానికి జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రిడ్రెసల్ మెకానిజం ( పోర్టల్‌లో ఒక ప్రత్యే కేటగిరిని సృష్టించారు. ఇది ఆటోమొబైల్, బ్యాంకింగ్, %ఖీవీజ+%, ఇ-కామర్స్ వంటి రంగాలను కవర్ చేసే ఉప-వర్గాలను కూడా కలిగి ఉంది.ఇది కూడా చదవండి: %ూ×జ ూశీశ్రీఱఎ%: ఐదేళ్లు కడితే చాలు.. జీవితాంతం నెల నెలా రూ.15 వేలు.. అద్భుతమైన పాలసీ!మీ పాయింట్‌ను కాల్ లేదా %ూమీ% ద్వారా..మీరు మీ ఫిర్యాదులను టోల్-ఫ్రీ నంబర్ 1915, %చీజు% యాప్,




వెబ్ పోర్టల్, %ఔష్ఠ్ఘరాూజూజూ, ూమీ%, ఇమెయిల్ లేదా ఉమాంగ్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఈ సేవ హిందీ, ఇంగ్లీష్, తమిళం, బెంగాలీ, గుజరాతీ, అస్సామీలతో సహా 17 ప్రాంతీయ భాషలలో అందుబాటులో ఉంది. మీ ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత మీకు ఒక ప్రత్యేకమైన డాకెట్ నంబర్ అందుకుంటారు.